మాడల్ టీచర్లకు జీతాలు పడలే

- 11 రోజులు గడిచినా అందని వేతనాలు
- 5,500 మంది సిబ్బందికి తప్పని వెతలు
- ఎండమావిలాని ఒకటో తేదీనే జీతాల హామీ
- అవర్లీ బేస్డ్ టీచర్లదీ అదే పరిస్థితి

జీతాల కోసం మంగళవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం దరియాపూర్ ఆదర్శ పాఠశాల టీచర్లు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : ఒకటో తేదీనే ఉద్యోగుల వేతనాలేశాం. పెన్షన్లను రిటైర్డ్ ఉద్యోగుల ఖాతాల్లో జమచేశాం. ఇది సీఎం నుంచి మొదలుకొంటే మంత్రుల వరకు ప్రభుత్వవర్గాల ప్రకటన. కానీ ఈ హామీ.. ప్రకటనలు పూర్తిస్థాయిలో అమలుకావడం లేదని క్షేత్రస్థాయి పరిస్థితులు స్పష్టంచేస్తున్నాయి. ప్రభుత్వ హామీలు ఎండమావిని తలపిస్తున్నాయి. రాష్ట్రంలోని మాడల్ స్కూల్ టీచర్లకు ఇప్పటివరకు వేతనాలందలేదు. ఒకటో తేదీ గడిచిపోయి 11 రోజులవుతుంది. అయినా వీటిల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులకు వేతనాలు అందలేదు. దీంతో టీచర్లకు ఇబ్బందులు తప్పడం లేదు. తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న అవర్లీ బేస్డ్ టీచర్లది అదే పరిస్థితి. వీరికి రెండు నెలల వేతనాలు అందలేదు.

వేతన వెతలు

రాష్ట్రంలో 194 మాడల్ స్కూళ్లున్నాయి. వీటిల్లో 5,500 మంది రెగ్యులర్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో ప్రిన్సిపాళ్లు, పోస్టు గ్రాడ్యుయేట్ టీచర్లు, ట్రైనీ గ్రాడ్యుయేట్ టీచర్లున్నారు. వీరికి ఇంతవరకు వేతనాలు రాలేదు. రాష్ట్రంలోని రెగ్యులర్ ఉద్యోగులందరికీ 1వ తేదీనే వేతనాలిచ్చామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ వీరికి వేతనాలు ఇంతవరకు రాకపోవడం గమనార్హం. దీనిపై అధికారులను ఆరా తీయగా, బడ్జెట్‌లేని కారణంగా వేతనాలివ్వలేదని చెబుతున్నారు. వేతనాలకు సంబంధించిన నిధులు ఆర్థికశాఖ విడుదల చేయకపోవడంతో వేతనాలు అందని పరిస్థితి నెలకొన్నది. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న 1200 మంది అవర్లీ బేస్డ్ టీచర్లకు జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేతనం కూడా ఇప్పటివరకు అందలేదు. దీనితో మాడల్ స్కూల్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంక్ ఈఎంఐలు చెల్లింపు సరిగా చేయలేకపోవడంతో చెక్‌బౌన్స్ అయి సిబిల్ స్కోర్ దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

అప్పులు చేయాల్సిన పరిస్థితి

రెగ్యులర్ ఉపాధ్యాయులమైనప్పటికీ ఇప్పటివరకు మాకు వేతనాలు అందలేదు. ఈ ప్రభుత్వం 1వ తేదీన వేతనాలిస్తదని ఆశించాం. కానీ ఇంతవరకు వేతనాలు అందకపోవడంతో ఈఎంఐ ఇతర ఇంటి అవసరాలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉపాధ్యాయుల ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి.

– భూతం యాకమల్లు, రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ మాడల్ స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (టీఎంఎస్‌టీఏ)

నెలల వారీగా వేతనాల జమ ఇలా (కాంగ్రెస్ ప్రభుత్వంలో)

డిసెంబర్ – 2023	18-12-23
జనవరి–2024	16-12-24
ఫిబ్రవరి	ఇంత వరకు రాలేదు

కొత్తగా తెలంగాణ టెక్నాలాజికల్ వర్సిటీ!

- సాంకేతిక విద్యామండలి స్థానంలో ఏర్పాటు
- పాలిటెక్నిక్ కాలేజీలన్నీ ఈ వర్సిటీ పరిధిలోకే..

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో జేఎన్‌టీయూ తరహాలో మరో కొత్త సాంకేతిక విశ్వవిద్యాలయం ఏర్పాటు కాబోతున్నది. దీనికి తెలంగాణ టెక్నాలజికల్ యూనివర్సిటీ (టీటీయూ) అనే పేరును అధికారులు పరిశీలిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, కోస్గిలోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీ, ఖమ్మం జిల్లా మధిరలో ఏర్పాటు చేసే కాలేజీ సహా త్వరలో వచ్చే మరో 11 ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలు ఈ వర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తాయి. ఈ వర్సిటీ ఏర్పాటుపై సాంకేతిక విద్యాశాఖ అధికారులు ఓ దఫా చర్చలు జరిపారు. ఈ కసరత్తు కొలిక్కి రాగా, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ సమీపిస్తుండటం, ఏఐసీటీఈ అనుమతుల ప్రక్రియ ముగియడంతో తర్జనభర్జనపడుతున్నారు. ఈ విద్యాసంవత్సరంలో వీలుపడని పక్షంలో వచ్చే విద్యాసంవత్సరంలోనైనా ఈ వర్సిటీని ఏర్పాటుచేయాలన్న ఆలోచనలో అధికారులున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న సాంకేతిక విద్యామండలి స్థానంలో కొత్త వర్సిటీని ఏర్పాటుచేస్తారు. ఈ వర్సిటీని మాసబ్ ట్యాంక్ లేదా హైదరాబాద్‌లోని మరో చోట ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు.

జీటీయూపైనా అధ్యయనం

గుజరాత్ రాష్ట్రంలో గుజరాత్ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జీటీయూ)ను 2007లో ఏర్పాటు చేశారు. ఈ వర్సిటీ పరిధిలో 486 కాలేజీలున్నాయి. ఈ వర్సిటీలో డిప్లొమా, బీటెక్, పీజీ, పీహెచ్‌డీ కోర్సులను నిర్వహిస్తున్నారు. ఇటీవలే గుజరాత్ వెళ్లిన రాష్ట్ర అధికారులు అక్కడి స్కిల్ వర్సిటీలతోపాటు గుజరాత్ టెక్నాలజికల్ యూనివర్సిటీపైనా అధ్యయనం చేశారు. ఈ నేపథ్యంలోనే మన దగ్గర తెలంగాణ టెక్నాలజికల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఓ నివేదికను సిద్ధం చేశారు.

డీఎస్సీ కంటే ముందు టెట్ నిర్వహించాలి

- డీఈడీ, బీఈడీ నిరుద్యోగులకు న్యాయంచేయాలి
- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ–2024 కంటే ముందుగా టీచర్ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించి, డీఈడీ, బీఈడీ నిరుద్యోగులకు న్యాయంచేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు లక్షల మంది అభ్యర్థులు ఉపాధ్యాయ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగా లేఖ రాశారు. టెట్ నిర్వహించక పోవడం వల్ల ప్రస్తుతం విడుదలైన డీఎస్సీ–2024 ద్వారా ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అర్హతను అనేకమంది కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. నిరుడు సెప్టెంబర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం టెట్ నిర్వహించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టెట్ నిర్వహించలేదని పేర్కొన్నారు. గత డిసెంబర్‌లో డీఈడీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులు దాదాపు 50 వేల మంది ఉన్నారని వివరించారు. టెట్ నిర్వహిస్తే ఇందులో అర్హత సాధించిన వారందరూ డీఎస్సీ దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డీఈడీ, బీఈడీ నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మన ఘన చరిత్రను ముందు తరాలకి తెలియచేద్దాం
ఈ నెల 15న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 70 ఎంఎం ఎ/సి – ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అంజలి ఏ/సి-సికింద్రాబాద్
రాజధాని 70 -దిల్‌సుఖ్‌నగర్
అర్జున్ 70 - కూకట్‌పల్లి
SVC ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర కంప్లెక్స్-కర్మన్‌ఘాట్
శ్రీరాములు ఏ/సి-మూసాపేట్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మహాలక్ష్మి కాంప్లెక్స్-కొత్తపేట్
తాళ్ళూరి కాంప్లెక్స్- ఇ.సి.ఐ.ఎల్
గోకుల్ ఏ/సి- ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
అలంకార్ - లంగర్‌హౌస్
సాయిరంగ - మియాపూర్
VLS శ్రీదేవి - చిలకలగూడ
సంపూర్ణ ఏ/సి- వనస్థలిపురం
రంగ ఏ/సి- జీడిమెట్ల
SVC సంగీత - ఆర్.సి.పురం
SVC శివశక్తి - కాప్రా
శ్రీరమణ 70 - అంబర్‌పేట
శ్రీ సాయిరామ్ - మల్కాజ్‌గిరి
శ్రీకృష్ణ ఏ/సి – ఉప్పల్
నర్తకి ఏ/సి – అల్వాల్
సాయిపూజ - సూరారం
స్వప్న ఏ/సి – కాటేదాన్
తారకరామ - కాచిగూడ
విజేత ఎ/సి - బోరబండ
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
సంతోష్ - ఇబ్రహీంపట్నం
వెంకటసాయి - కీసర
శెట్టిసినిమా - చౌదరిగూడ
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
వెంకటేశ్వర - గుమ్మడిదల
మహేశ్వరి - మహేశ్వరం
శ్రీకృష్ణ ఏ/సి - అలియాబాద్
గణేష్ ఏ/సి-శంషాబాద్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 8.05PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,8.05PM
Cinépolis సుధ - శాలిబండ 7.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.35PM
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.55PM
PVR నెక్స్ట్ - కూకట్‌పల్లి 1.50,8.10
PVR గలేరియా - పంజాగుట్ట 1.40,10.50PM
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.45PM
PVR పివిఆర్ - మూసారంబాగ్ 7.50PM
PVR ప్రెస్టన్ ప్లైమ్ - గచ్చిబౌలి 4.55PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.35PM
PVR ATRIUM -గచ్చిబౌలి 1.15PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.50PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.20,4.50PM
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 8.05PM
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,8.05PM
Cinépolis సుధ - శాలిబండ 7.30PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 4.40PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 1.35PM
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 5.00PM
INOX సత్వనెక్లిస్ - కవాడిగూడ 1.00PM
INOX అశోక - వై.జంక్షన్ 7.45PM
మీరజ్ - బిల్‌సుఖ్‌నగర్ 7.30PM
మీరజ్ - ఐడిపిఎల్ 1.15PM
మీరజ్ - చందానగర్ 4.15PM
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.15,4.15,10.00PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 4.45,7.45PM
MOVIETIME అమీర్‌పేట్ 4.00,10.00PM
MOVIETIME సనత్‌నగర్ 4.00PM
MOVIETIME గచ్చిబౌలి 1.30,7.30PM
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15,7.15PM
టివోలి - సికింద్రాబాద్ 10.40PM
ఏషియన్ రాఖీక - కాప్రా
ఎంక్యూబ్ - అత్తాపూర్
ఎం.జె.ఆర్ - నారపల్లి
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ - కూకట్‌పల్లి
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
షాహెన్‌షా- చింతల్
ఎఎంఆర్ - మౌలాలి
జెపి ఎ/సి - చందానగర్

వరంగల్ జిల్లా
జెమిని ఎ/సి - వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
ఆనంద్ ఎ/సి - భూపాలపల్లి
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
లక్ష్మి 70 ఎ/సి - మరిపెడ
శ్రీకృష్ణకళామందిర్ - జనగాం
కాకతీయ ఎ/సి - పరకాల
వెంకటేశ్వర ఎ/సి - చేర్యాల
బాలాజీ ఎ/సి - ములుగు
సూర్యకళామందిర్ - నెక్కొండ
ఖమ్మం జిల్లా
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
సీతారామ - మణుగూరు
ఉదయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
SVC పూర్ణ - కొత్తగూడెం
కళాంజలి ఎ/సి- ఇల్లందు
బాలాజీ ఎ/సి - కలూరు
కరీంనగర్ జిల్లా
శివ 70 ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
సత్యరాజ్ ఎ/సి - సిరిసిల్ల
లక్ష్మి 70 ఎ/సి - మెట్‌పల్లి
వెంకటేశ్వర ఎ/సి - హుస్నాబాద్
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
అన్నపూర్ణ - హుజూరాబాద్
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
సారథి ఎ/సి - కమలాపూర్
చంద్ర 70 ఎ/సి - ధర్మపురి
శ్రీరామ ఎ/సి - సుల్తానాబాద్
యస్ఆర్ సినిమాస్ - మంథని
మురళీ డీలక్స్ - జమ్మికుంట
నిజామాబాద్ జిల్లా
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియాడీలక్స్ ఎ/సి- కామారెడ్డి
పరమేశ్వరి ఎ/సి - బిచుకుంద
వెంకటేశ్వర ఎ/సి - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - దర్పల్లి
వెంకటేశ్వర ఎ/సి - పిట్లం
శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట్
మహబూబాబాద్ జిల్లా
ఎఐడి ఎ/సి - మహబూబ్‌నగర్
దేవి 70 ఎంఎం ఎ/సి - జడ్చర్ల
SVC వెంకటేశ్వర - గద్వాల్
రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
SVC వెంకటేశ్వర - అమన్‌గల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తాల్
రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర
మహర్ - నారాయణపేట్
పార్థసారథి ఎ/సి - కల్వకుర్తి
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
వసయాంబ ఎ/సి - ముక్తిపాడు
నల్గొండ జిల్లా
సత్యరాజ్ ఎ/సి - నల్గొండ
రాఘవ ఎ/సి - మిర్యాలగూడ
రామకృష్ణ ఎ/సి - నకిరేకల్
ఏషియన్ మనోజ్ - దేవరకొండ
ఈశ్వర్ ఎ/సి - సూర్యాపేట్
తిరుమల ఎ/సి - సూర్యాపేట్
విట్రోస్ 70 ఎ/సి - మిర్యాలగూడ
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
మంజుష ఎ/సి - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
వసుంధర ఎ/సి - భువనగిరి
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
వెంకటరమణ - నేరేడ్‌చర్ల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
విజయలక్ష్మి ఎ/సి - నాంపల్లి
పద్మావతి - దామరచర్ల
ఆదిలాబాద్ జిల్లా
సత్యరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
SVC జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - నిర్మల్
శ్రీనివాస ఎ/సి - చెన్నూర్
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల 70 ఎ/సి - బైంసా
మహానంద - లక్సెట్టిపేట్
వెంకటేశ్వర - మంచిర్యాల
మెదక్ జిల్లా
ఏషియన్ సాయిదత్త - మెదక్
మోహన్ ఎ/సి - జహీరాబాద్
సత్యరాజ్ ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట్
మహేశ్వరి - సదాశివపేట్
తిరుమల ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
రంగారెడ్డి జిల్లా
శ్రీ తిరుమల ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ - వికారాబాద్
శారద 70 ఎ/సి - పరిగి
మణికంఠ 70 ఎ/సి - చేవెళ్ల
రాయచూర్
పద్మనాభ ఎ/సి - రాయచూర్
స్నార్ట్ మూవీ - సిర్పూర్‌జంక్షన్
BHUVANESHWARI PICTURES

బీసీ అభ్యర్థులకు డీఎస్సీపై ఉచిత శిక్షణ

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : డీఎస్సీ ఎస్‌జీటీ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.5 లక్షలలోపు ఉన్న అభ్యర్థులు ఈ నెల 14 నుంచి 22 వరకు www.tsbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 040-24071178, 040-27077929లో సంప్రదించాలని తెలిపారు.

టీ వర్క్స్‌తో ఎఫ్‌టీసీసీఐ ఒప్పందం

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 12 (నమస్తే తెలంగాణ): టీ వర్క్స్‌తో తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఎఫ్‌టీసీసీఐ) ఒప్పందం చేసుకొన్నది. విద్యార్థి దశలోనే పరిశ్రమల్లో పని తీరుపై అవగాహన కల్పిస్తూ, ఇంటర్న్‌షిప్‌ల ద్వారా ఉద్యోగాల కల్పనకు అవసరమైన నైపుణ్యాల పెంపునకు ఈ రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయి.

టీ హబ్‌లో రెనాల్ట్ నిస్సాన్ ఓపెన్ ఇన్నోవేషన్ చాలెంజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, మార్చి 12 (నమస్తే తెలంగాణ): ఆటోమొబైల్ రంగంలో స్టార్టప్‌లకు టీ హబ్‌గా అండగా నిలుస్తున్నది. ఇందులో భాగంగానే ప్రముఖ ఆటో మొబైల్ సంస్థలైన రెనాల్ట్ నిస్సాన్‌తో కలిసి ఆటోమోటివ్ రంగంపై స్టార్టప్ నిర్వహిస్తున్న వారికి ఓపెన్ చాలెంజ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. గ్రోత్ స్టేజ్‌లో ఉన్న స్టార్టప్‌లు కొత్త టెక్నాలజీ అయిన జెనరేటివ్ ఏఐతో పరిష్కారాలు చూపే వారు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు https://bit.ly/3TlSTnnలో సంప్రదించాలని టీ హబ్ ప్రతినిధి తెలిపారు.

వర్సిటీలకు నోటీసులు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : దేశవ్యాప్తంగా స్టూడెంట్స్ రిడ్రెస్సెల్ గ్రీవెన్సెస్ అంబుడ్స్‌పర్సన్‌స్‌ను నియమించని 174 వర్సిటీలకు యూజీసీ మంగళవారం నోటీసులిచ్చింది. ఈ అంబుడ్స్‌పర్సన్‌స్‌ను నియమించని వర్సిటీల జాబితాలో రాష్ట్రం నుంచి కాళోజీ నారాయణరావు హెల్త్‌వర్సిటీ, నిమ్స్, ఆర్జీయూకేటీలు ఉన్నాయి.

ఒకేరోజు 57 మాల్‌ప్రాక్టీస్ కేసులు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ పరీక్షల్లో ఒకేరోజు 57 మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 27, నిజామాబాద్ జిల్లాలో 26, పెద్దపల్లిలో 3, హైదరాబాద్‌లో ఒకటి చొప్పున మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. మంగళవారం సెకండియర్ పరీక్షలకు 4,50,525 మంది విద్యార్థులు హాజరు కాగా, 14,778 మంది గైర్హాజరైనట్టు ఇంటర్‌బోర్డు అధికారులు తెలిపారు.

'విజయ'లో సమ్మెలు నిషేధం

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : విజయ డెయిరీలో సమ్మెలను నిషేధిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు నెలల పాటు జిల్లా డెయిరీ యూనిట్లతో పాటు ప్రొక్యూర్‌మెంట్, సప్లై విభాగాల్లో నిషేధం అమల్లో ఉంటుందని పేర్కొన్నది.

గోధుమల నిల్వలపై ఆంక్షలు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : గోధుమల నిల్వలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ట్రేడర్స్ వద్ద గరిష్ఠంగా 500 టన్నులు, రీటైలర్ల వద్ద 5 టన్నులు మాత్రమే నిల్వ ఉంచాలని ఆదేశించింది.

డీఎస్సీ–2008 బాధితుల సంతోషం

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): మినిమం టైం స్కేల్ పద్ధతిలో ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంపై డీఎస్సీ–2008 బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం వారు సచివాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్సీ–2008 సెలెక్టెడ్ మెరిట్ బీఈడీ క్యాండిడేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్,సంగమేశ్వర్ పాల్గొన్నారు.

జూన్‌లో ఆ రెండు పరీక్షలు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ గ్రేడ్–2 ఉద్యోగాల భర్తీకి రాత పరీక్షల తేదీలను మంగళవారం టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. జూన్ 24న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పోస్టులకు, జూన్ 30న డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టులకు రాత పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ సెక్రటరీ నవీన్ నికోలస్ తెలిపారు.

ఎన్‌హెచ్ఎంలో 48 పోస్టులు..

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): నేషనల్ హెల్త్‌మిషన్ కింద 48 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. వీటిని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్టు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. అభ్యర్థులు www.chfw.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ నెల 14న తుది గడువుగా నిర్ణయించామని, ఇంటర్వ్యూ తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

16 నుంచి పీజీఈసెట్ దరఖాస్తులు

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ) : టీఎస్ పీజీఈసెట్ –24 నోటిఫికేషన్ విడుదలైంది.ఈ నెల 16 నుంచి మే 10 వరకు https: //pgecet.tsche.ac.in ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తామని సెట్ కన్వీనర్ ఏ అరుణకుమారి తెలిపారు. పరీక్షలను జూన్ 6 నుంచి 9 వరకు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

14 నుంచి పీఈసెట్..

టీఎస్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీఎస్ పీఈసెట్) దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 14 నుంచి మే 15 వరకు స్వీకరిస్తామని సెట్ కన్వీనర్ రాజేశ్‌కుమార్ తెలిపారు. జూన్ 10 నుంచి 13 వరకు అభ్యర్థులకు ఫిజికల్ టెస్టులు నిర్వహిస్తామని వెల్లడించారు.

మెడికల్ కాలేజీల్లో 4,356 పోస్టుల భర్తీ

కాంట్రాక్ట్ పద్ధతిలో నియామకానికి నోటిఫికేషన్

హైదరాబాద్, మార్చి 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఖాళీగా ఉన్న 4,356 టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి వైద్యారోగ్య శాఖ మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. వీటిని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయనున్నట్టు వైద్యశాఖ తెలిపింది. కళాశాలల వారీగా పోస్టుల వివరాలను, ఆయా కాలేజీల వెబ్‌సైట్లలో, డీఎంఈ వెబ్‌సైట్ dme.telangana.gov.inలో పొందుపరిచారు. నేషనల్ మెడికల్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా అన్ని కాలేజీల్లో ఈ నెల 16న ఇంటర్వ్యూలు ఉంటాయి. ఈ పోస్టుల భర్తీతో ప్రభుత్వంపై ఏటా రూ.634 కోట్ల భారం పడుతుందని,కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీ ద్వారా ఎంపికలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

పోస్టుల వివరాలు

పోస్టులు	ఖాళీల సంఖ్య	వేతనం(రూ.ల్లో)
ప్రొఫెసర్	498	1,90,000
అసోసియేట్ ప్రొఫెసర్	786	1,50,000
అసిస్టెంట్ ప్రొఫెసర్	1459	1,25,000
సీనియర్ రెసిడెంట్స్	1201	92,575
ట్యూటర్స్	412	55,000

జీవో 317, 46 సమస్యలపై

అధికారులను సబ్ కమిటీ అడిగి తెలుసుకొన్నది. దీనిపై ఈ నెల 14న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నుంచి వినతులు స్వీకరించాలని, ఇందుకు ప్రత్యేకంగా గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలని కమిటీ చైర్మన్ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు జితేందర్, బుర్రా వెంకటేశం, కార్యదర్శులు క్రిస్టినా జెడ్ చొంగ్తూ, నిర్మల, పీఆర్సీ కమిటీ చైర్మన్ శివశంకర్, విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన, ఇంటర్ విద్య డైరెక్టర్ శృతి ఓజా తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను విస్మరిస్తే మహోద్యమం

- ఏ ఒక్కరి ప్